
నగరంలోని ఖిల్లా స్కూల్‌లో బారులు తీరిన మైనార్టీ మహిళ ఓటర్లు


గోల్డెన్‌జూబ్లీ స్కూల్ పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


నగరంలో పోలింగ్ తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్


దమన్నపేట్‌లో..


పడకల్‌లో..


గూపన్‌పల్లి గ్రామంలో..


అర్సపల్లిలో..


డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ గ్రామంలో..

క్లుప్తంగా

సీబీఎస్‌ఈ ఫలితాలు విడుదల

నిజామాబాద్‌అర్బన్: సీబీఎస్‌ఈ ఫలితాలు విడుదలయ్యాయి. ఎస్ఎస్ఆర్ డిస్కవరీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన విద్యార్థి సాత్విక్ 454/500 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ఇదే పాఠశాలకు చెందిన శరణ్యరెడ్డి 446, ఘనశ్రీ 438, జగ్‌ప్రీత్‌సింగ్ 431, యస్తుతసాయి 429, లతిక 428, కుశాల్ 421, శ్రీమాయి 418, చేతన్ 411, శ్రీనిధి 410, శ్రీతన్‌రెడ్డి 409, విష్ణుప్రియరెడ్డి 405, మల్లిరెడ్డి అస్మిత 400 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ మారయ్యగౌడ్ అభినందనలు తెలిపారు. ప్రతి ఏటా ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

ఘనంగా శంకరాచార్యుల జయంతి



నిజామాబాద్‌నాగారం: నాగారంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆది శంకరాచార్యుల జయంతిని నగర విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పలువురు భక్తులు శంకరుల విజయాలను ప్రబోధించారు. స్తోత్ర రచన చేసి సర్వజ్ఞ పీఠాన్ని అధిరోహించిన మహనీయుణ్ణి తలచుకొవడం మన అందరి విధి అని తెలిపారు. సంఘ ప్రతినిధులు గుత్ప సదానంద్, కట్కం ప్రభు, విశ్వరోజు లక్ష్మణాచారి, యాదోజు శ్రీనివాస చారి, చిలుముల భూషణాచారి, శ్రీరామోజు చంద్రశేఖర్, దేవునిగారి కృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

ఓటర్ల కోసం చలివేంద్రం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లిలో గల శంకర్ భవన్ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ల సౌకర్యార్థం పద్మశాలి సంఘం తర్ప నం .16 కోటగల్లి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి, చల్లటి నీటిని పంపిణీ చేశారు. సంఘ ప్రతినిధులు అవదూత రాములు, బిళ్ల లింబాద్రి, దోర్నాల రాజు, బండి నరహరి, పేంటి దుర్గాదాస్, వాసం రవీందర్, సురం రమేష్, బొద్దుల రామకృష్ణ, వల్లకాటి ప్రణీత్, గంజి రాజు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోలింగ్..

- కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు
- నిజామాబాద్ అర్బన్‌లో పెరిగిన ఓటింగ్

నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అర్బన్ నియోజక వర్గంలో ఈసారి ఓటింగ్ శాతం పెరిగింది. ఉదయం నుంచి నెమ్మదిగా ప్రారంభమై సాయంత్రం వరకు ఓటింగ్ శాతం పెరిగింది. అర్బన్ నియోజకవర్గంలో 3,04,317 మంది ఓటర్లు ఉండగా.. 60 డివిజన్ల పరిధిలో 289 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. సాయంత్రం 5 గంటల వరకు 57.86 శాతం ఓటింగ్ నమోదైంది. 2019 ఎన్నికల్లో 56.24 శాతం ఓటింగ్ నమోదైంది. ఉదయం నామమాత్రంగానే ఓటింగ్ కొనసాగింది. మధ్యాహ్నం తరువాత ఓటింగ్ పెరిగింది. జిల్లా కేంద్రంలో 289 పోలింగ్ కేంద్రాల వద్ద గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. సమసాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టిసారించారు. సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. పోలింగ్ కేంద్రాలకు కొద్దిదూరం వరకు బారీకేడ్లను ఏర్పాటుచేశారు. వాహనాలను అనుమతించలేదు. వృద్ధులు, వికలాంగులకు పోలింగ్ కేంద్రం వరకు వాహనాలను అనుమతి ఇచ్చారు.

రూరల్ నియోజకవర్గంలో..

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోనూ పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, నిజామాబాద్ రూరల్ ఆర్డీవో రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 293 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ముందునుంచే ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. మధ్యాహ్నం వరకు పోలింగ్ 50 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. మధ్యాహ్నం ఎండవేడిమి పెరగడంతో కొంత పోలింగ్ శాతం తగ్గింది. తిరిగి సాయంత్రం 5గంటల నుంచి 6గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రంలోకి వచ్చిన ఓటర్లకు సమయం ముగిసిన తరువాత కూడా ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు భారీ బందోబస్తు నిర్వహించారు. పార్టీల నాయకులు ఓటర్లను ఆటోలు, కార్లలో పోలింగ్ కేంద్రానికి తరలించారు. మొబైల్ ఫోన్లను పోలింగ్ కేంద్రాలలోకి అనుమతించలేదు. కులాస్‌పూర్ లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కుమార్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించేందుకు రాగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఇందల్వాయి మండలం సిర్నాపల్లి గ్రామ పరిధిలోని రాంసాగర్ తండా వాసులు మధ్యాహ్నం వరకు పోలింగ్ బహిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వెళ్లి నచ్చచెప్పడంతో మధ్యాహ్నం 2 గంటల తర్వాత తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బైరాపూర్‌లో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. మోపాల్ మండలం మంచిప్పలో ఓటరు స్లిప్పులపై కమలం పువ్వు గుర్తు ఉందని ఫిర్యాదు రావడంతో బీజేపీ నాయకులు ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.


నర్సింగ్‌పల్లిలో ఓట్లేసిన ప్రజలు

పోలింగ్ తీరు పరిశీలన

నగరంలో పోలింగ్ సరళిని ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ పరిశీలించారు. కాంగ్రెస్‌పార్టీకి సంబంధించి ఆయా నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్‌రూరల్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఆయన పర్యవేక్షించారు. నిజామాబాద్‌అర్బన్‌లోని పలు డివిజన్లలో పర్యటించారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద పార్టీ కి చెందిన వారిని అప్రమత్తం చేశారు. ఎమ్మెల్సీ వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. పోలింగ్ సందర్భంగా నగరంలోని అహ్మద్‌పురకాలనీ, గాంధీచౌక్, తదితర ప్రాంతాల్లో సీపీ కల్మేశ్వర్ తన సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. మిర్చికంపౌండ్ పోలింగ్ కేంద్రంలో పలువురు ఓటర్లు సెల్‌ఫోన్లతో పోలింగ్ కేంద్రంకు వచ్చారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఏసీపీ స్పందించి అక్కడ ఉన్న జనాలను పంపించి వేశారు.

ఓటేసిన ప్రముఖులు..

సీపీ కల్మేశ్వర్ బాలభవన్‌లో, బీజేపీ ఎంపీ అర్వింద్ కాకతీయ సెంటర్‌లో, జిల్లా జడ్జి బాలభవన్‌లో, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ గాండ్ల సంఘంలో, కలెక్టర్ ఐటీఐలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా గంగాస్థాన్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి దంపతులు గూపన్‌పల్లి గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబ సభ్యులతో కలిసి సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు దంపతులు డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్‌కుమార్ డిచ్‌పల్లి మండలం అమృతాపూర్ గ్రామంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్ కుటుంబసభ్యులతో కలిసి డిచ్‌పల్లి మండలం రాంపూర్ గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కే.నగేష్‌రెడ్డి డిచ్‌పల్లి మండలం ముల్లంగి (ఐ) గ్రామంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిరికొండ మండల కేంద్రంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్, పాకాలలో మాలావత్ పూర్ణలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందల్వాయి జెడ్పీటీసీ సుమన రవి దమన్నపేట్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ధర్పల్లి ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జక్రాన్‌పల్లి మండలం సికింద్రాపూర్‌లో ఎంపీపీ కుంచాల విమల, మనోహరాబాద్‌లో జెడ్పీటీసీ తనుజారెడ్డి, కొలిప్యాక్‌లో మాజీ ఎంపీపీ హరిత శ్రీనివాస్ దంపతులు తమ ఓటును వేశారు. సింగంపల్లిలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి దంపతులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. నర్సింగ్‌పల్లి గ్రామంలో నాలుగు తరాల ఓటర్లు ఓటు వేశారు. ఒకే కుటుంబానికి చెందిన 101 ఏళ్ల ప్రేమలత, 74 ఏళ్ల సత్తెమ్మ, 54 ఏళ్ల ఇమానుయేల్, 30 ఏళ్ల రాచెల్‌లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.


గద్కోల్‌లో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి


సిరికొండ మండల కేంద్రంలో..


నగరంలో ఓటు వేసిన యువకులు


గుండారంలో ఓటు వేసిన ప్రజలు


మంచాల జ్ఞానేందర్ దంపతులు


నగరంలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది


సిరికొండలో తాహెర్‌బిన్ హందాన్.. మాలావత్ పూర్ణ


ధర్పల్లిలో ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి.. ఇందల్వాయి జెడ్పీటీసీ సుమన-రవి.. కొలిప్యాక్‌లో మాజీ ఎంపీపీ హరిత-శ్రీనివాస్


గుండారం పోలింగ్ బూత్ వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాలు


మానాలలో డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి


జెడ్పీటీసీ తనూజారెడ్డి


విద్యుత్ శాఖ ఎస్ఈ రవీందర్ దంపతులు.. మండవ వెంకటేశ్వరరావు దంపతులు.. కులాచారి దినేష్


మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్


కే.నగేష్‌రెడ్డి


యెండల లక్ష్మీనారాయణ.. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త కుటుంబ సభ్యులు


నర్సింగ్‌పల్లిలో ఓటు వేసిన నాలుగు తరాల ఓటర్లు


దివ్యాంగులను పోలింగ్ కేంద్రానికి తీసుకెళుతున్న ఆటో

తొలి ఓటు


నగరంలో తొలిసారి ఓటేసిన అక్క,తమ్ముడు శ్రీజ, నీరజ్


సుద్దపల్లిలో బద్దుల కార్తీక్


ముదుదుడ్ల రాజు


అమెరికా నుంచి నగరానికి వచ్చి ఓటేసిన సిద్ధాంత్‌రెడ్డి


పడకల్‌లో వృద్ధుడిని ఓటు వేయడానికి తీసుకువస్తున్న సిబ్బంది


గూపన్‌పల్లిలో వృద్ధురాలిని వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రంకు తీసుకెళ్తున్న తహసీల్దార్ అనురుధ్, ట్రెయినీ ఐపీఎస్ చైతన్యరెడ్డి


ఘన్‌పూర్‌లో..


సుద్దపల్లిలో దివ్యాంగులు, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం



సుభాష్ నగర్ ఆదర్శ పోలింగ్ కేంద్రంలో సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటో తీసుకుంటున్న ఓటరు


గోల్డెన్‌జూబ్లీ స్కూల్ వద్ద ఏసీపీతో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి అర్వింద్



ఓటు హక్కును వినియోగించుకొని సెల్ఫీలు దిగుతున్న ప్రజలు

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,800	వెండి (కిలో)	86,000
22 క్యారెట్స్	67,200		

- నిజామాబాద్ బజినెస్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ప్రతినిధి-2 (తెలుగు)-10.45, 4.30, 10.30 కృష్ణమ్మ(తెలుగు)- 1.35, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-7.30
స్క్రీన్-2	ఆ ఒక్కటీ అడక్కు(తెలుగు)- 1.40 బాక్(తెలుగు)- 4.30 కృష్ణమ్మ(తెలుగు)-7.30, 10.30
స్క్రీన్-3	కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (ఇంగ్లీష్)-10.50, కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (తెలుగు)- 1.45,4.40,7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బాక్ (తెలుగు) - 4.35, కృష్ణమ్మ (తెలుగు) - 1.40, 7.45, 10.40
స్క్రీన్-2	కృష్ణమ్మ (తెలుగు) - 11.00, 1.50, 7.20, 10.10, ప్రతినిధి-2 (తెలుగు)-4.40
స్క్రీన్-3	శ్రీకాంత్ (హిందీ)- 10.25, 1.25, 7.20, 10.20 ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-4.25
స్క్రీన్-4	ప్రతినిధి-2(తెలుగు)-10.40, 7.35, 10.30, ఆ ఒక్కటీ అడక్కు(తెలుగు)- 1.35, ప్రసన్నవదనం(తెలుగు)-4.30
దేవి	టిల్లు స్క్వేర్(తెలుగు)-11.15,2.15 ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-6.15,9.15
నటరాజ్	కింగ్ డమ్ ఆఫ్‌ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్(తెలుగు)
లలితామహల్	ప్రతినిధి-2(తెలుగు)
విజయ్	కృష్ణమ్మ (తెలుగు)

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	50
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	70	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800